

# వైకుంఠయాత్ర

## - మల్లాది వెంకట కృష్ణమూర్తి

*(గత సంచిక తరువాయి)*

**"లేదండి** అమ్మ పేరు భ్రమరాంబ, నాన్న పేరు కృష్ణస్వామి. నాకు ఓ చెల్లెలుంది. ఎయిత్ చదువుతోంది. అన్నయ్య ఐ.సి.డబ్ల్యు చేస్తున్నాడు."

"అంటే టు బెడ్‌రూం ఫ్లాట్ అయివుండాలి మీది?"

"అవునండి"

పావని వంటగదిలోకి వెళ్ళి అయిదు నిమిషాల్లో బ్రేక్‌ఫాస్ట్‌తో వచ్చింది.

"ఎగ్ దోసెలివి. మా అమ్మ వండ్రఫుల్‌గా చేస్తుంది. ఈ టమాటా చట్నీతో నంచుకుని తింటే..."

తల్లి చూసే చూపులోని అర్థాన్ని గ్రహించి ఠక్కున చెప్పడం ఆపాడు శివాజీ.

అది గ్రహించిన వెన్నెల అడిగింది.

"ఆపేసారే?"

"మా అమ్మ నాకో నిజం చెప్పింది. అదిమర్చిపోయి ఏదేదో వాగేస్తున్నాను."

"ఏమిటది?" ఆసక్తిగా అడిగింది వెన్నెల.

"తల్లి వంటని మెచ్చుకునే బ్రహ్మచారి పెళ్ళయ్యాక ఇబ్బందుల్లో పడతాడట" చెప్పాడు.

"ఎందుకలా?" అడిగింది వెన్నెల ఇంకా అధిక ఆసక్తితో.

"పెళ్ళయ్యాక పెళ్ళాం వంటపని తల్లి వంటతో పోల్చి 'నువ్వు బాగా చేయడంలేదు ' అంటాడు. దాంతో వాళ్ళిద్దరికీ కీచులాట."

"అమ్మ వయసు వచ్చేసరికి పెళ్ళాం కూడా అమ్మలా లేదా అమ్మకన్నా బాగ చేయగలదు. అప్పటికి వంటలో అనుభవంవస్తుంది కాబట్టి పెళ్ళయిన మొదటి ఏడాదే ఇరవైఏళ్ళ అనుభవం రమ్మంటే ఎక్కడినుంచి వస్తుంది?" చెప్పింది పావని.

చిన్నగా నవ్వి చెప్పింది వెన్నెల.

"పెద్ద విషయాన్ని సూక్ష్మంగా తేల్చి చెప్పారు. మా అన్నయ్య చెప్పాలిది" అని ఆగి మళ్ళీ చెప్పింది "రోజూ మా

నాన్నగారు మా అమ్మ ముందు మా అమ్మమ్మ వంటని మెచ్చుకుని, అలా అమ్మ చేయలేకపోతోందంటారు. కానీ మా అమ్మ ఆంధ్ర వంటలకన్నా< మహారాష్ట్ర వంటలు బాగా చేస్తుంది. వలాచి ఉసల్, సంబ్‌దాస్ అంటిలని అద్భుతంగా చేస్తుంది."

"నీకు ఆంధ్రా భోజనం ఇష్టమా లేక మహారాష్ట్ర భోజనమా?" అడిగింది పావని.

"గుజరాతీ భోజనం బాగా ఇష్టం. ముఖ్యంగా హండ్వో, ఓనమాన్... నిజంగా బావుంది దోసె."

"నీకు వంటొచ్చా?" అడిగాడు శివాజీ.

"రాత్రుళ్ళు మా ఇంట్లో నేనే వంట చేసేది. ఎలా చేస్తానన్నది మా వాళ్ళని అడగాలి" నవ్వింది.

ఆ తర్వాత పావుగంటసేపు అనేకరకాల టాపిక్స్ దొర్లాయి వాళ్ళ మధ్య సినిమాలు, బ్యూటీషియన్ కోర్స్, రాజకీయాలు, పాప్ మ్యూజిక్, పుస్తకాలు కాసేపు టి.వి చూశారు. పావని గరం మసాలా టీ చేసి ఇచ్చింది.

గంట తర్వాత వెన్నెల బయలుదేరింది. వెళ్ళబోయే ముందు పావనిని,శివాజీని ఆహ్వానించింది.

"వచ్చే ఆదివారం మా ఇంటికి మీరిద్దరూ రండి."

"అలాగే" ఒప్పుకుంది పావని.

వెన్నెల చెప్పులు తొడుక్కోగానే చెప్పాడు శివాజీ.

"నేను లోకల్ ట్రైన్ ఎక్కించి వస్తానమ్మా."

బాంద్ర స్టేషన్ దాకా ఇద్దరూ నడిచి వెళ్ళారు.

"ఎలా వుంది మా ఇల్లు?"

"కాంపాక్ట్‌గా బావుంది."

"మా బెడ్‌రూం?" చిలిపిగా చూస్తూ అడిగాడు.

"మనిద్దరి ఫోటో ఫ్రేమ్ మంచం ఎదురుగా కార్నర్‌లో ఏడడుగుల ఎత్తు చెక్క స్టాండ్ మీద వుంచాలి" సిగ్గుగా చెప్పింది వెన్నెల.

అంటే తనతో వివాహానికి వెన్నెల అంగీకరించిందన్నమాట. "తప్పకుండా."

"మీ అమ్మగారు చాలా కలివిడీ మనిషి"

"అవును. చలివిడి కూడా బాగా చేస్తుంటుంది."

"చలివిడంటే?"

"తెలీదా? అరిసెలు తెలుసా?"

"తెలుసు."

"చలివిడితోనే అరిసెలు చేసేది. మీ ఇంట్లో అరిసెలు వండరా?"

"ఉహూ! థాంక్స్ ఫర్ ఎవ్విరిథింగ్."

"ది ప్లెషర్ ఈజ్ మైన్."

చర్చి గేట్ వైపు వెళ్ళే స్లోని వదిలి ఫాస్ట్‌ని ఎక్కింది వెన్నెల.

"బై బై."

"బై బై."

ఆదివారం కాబట్టి రద్దీలేదు. లేడీస్ కంపార్ట్‌మెంట్‌లో కూర్చున్న వెన్నెల మళ్ళీ 'ఇండియా టుడే ' తీసింది. మరో పది పేజీలు తిరగేశాక ఒక ఆర్టికల్ చూసింది.

భారతదేశంలో పాలిటిక్స్‌లోకి ప్రవేశించిన్ అతి చిన్న వయసుగల వారిమీద ఆ ఆర్టికల్. కేరళ, కర్ణాటక, పంజాబ్, యు.పి, యం.పి ఒరిస్సాలాంటి రాష్ట్రాల్లోంచి ఒక్కొక్కరిని పరిచయం చేసిందా ఆర్టికల్.

ఆ ఫోటో చూసి క్షణకాలం స్టన్నయింది వెన్నెల.

శివాజీది అది.

ఆంధ్రప్రదేశ్‌కి చెందిన అతి చిన్న వయసుగల ఆ ఎం.ఎల్.ఏ పేరు శివాజీకాదు పవన్.

ఆసక్తిగా ఆ బాక్స్ ఐటం పూర్తిగా చదివింది. శివాజీ ఫోటో వేసి పవన్ అని రాశారేమిటి అనుకుంది. క్రాఫ్‌లో తేడా వుంది.

ఈసారి కలిసినప్పుడు శివాజీ ఆ ఆర్టికల్ చూపించాలనుకుంది. స్టేషన్ నుంచి ఇంటికి నడిచి వెళ్ళిన శివాజీకి ఎవరో కొత్త వ్యక్తి తల్లితో మాట్లాడుతూ కనిపించాడు.

"రా శివాజీ! రా" శివాజీని చూడగానే పిలిచాడాయన.

ఆయనకు స్వల్పంగా తన పోలికలు వున్నాయని కూడా గుర్తించాడు శివాజీ. తల్లి మొహం సీరియస్‌గా వుండటం కూడా గుర్తించాడు.

ఆయన శివాజీ వంక తిరిగి అన్నాడు.

"కూర్చో నాయనా నా పేరు చలపతి. మీ బాబాయ్‌ని. అంటే మీ తండ్రి తమ్ముడ్ని ఆంధ్రా నుంచి వస్తున్నాను."

"శివాజీ నువ్వు లోపలికి వెళ్ళు. మీరు వెంటనే ఇక్కడినుంచి వెళ్ళిపొండి చలపతిగారూ" అర్థింపుతో కూడిన కోపంతో చెప్పింది పావని.

"ఛూడు పావనమ్మా నేనెందుకు వచ్చానో తెలిస్తే నువ్విలా మాట్లాడవు. శేషగిరి పోతూ మీ వాడి పేర పది లక్షలు ఖరీదు చేసే ఇల్లొకటి రాసి పోయాడు. విల్లు ప్రకార్మ అది మీ వాడికి చెందాలి. ఇంతకాలం మీరెక్కడుంటున్నారో తెలియదు. తెలిశాక ఇప్పటికి కుదిరింది నాకు."

పావనమ్మ నిస్పృహగా, విచారంగా చూసింది ఆ ఇద్దరి వంక. వెంటనే లేచి ముందు గదిలోంచి బెడ్‌రూములోకి వెళ్ళిపోయింది.

"మా నాన్నగారెక్కడ వుండేది?"

"హైదరాబాదులో. ఆయన పోయి నాలుగేళ్ళయింది."

"పోయారా? ఆ సంగతే నాకు తెలీదే?"

"మీ అమ్మకి తెలుసు. లెటరు రాశాం. నిజానికి మీ నాన్నకి మీ అమంతో పెళ్ళికాకమునుపే ఇంకో పెళ్ళి అయింది."

"అంటే... అంటే మా అమ్మ సెకండ్ వైఫా?" ఆశ్చర్యంగా అడిగాడు శివాజీ.

"అవును. అందుకే మీ అమ్మకి మీ పెద్దమ్మన్నా, మీ నాన్నవైపు వాళ్ళన్నా కోపం."

"ఆవిడకు పిల్లలున్నారా?"

"ఒక కొడుకు.నీ ఈడువాడే. అంతేకాదు. చూడటానికి కూడా నీలానే వుంటాడు."

"పేరు? ఏం చేస్తున్నాడు?"

"పవన్ ఎం.ఎల్.ఏ"

"నా వయసువాడు అప్పుడే ఎం.ఎల్.ఏ అయ్యాడా?" ఆశ్చర్యంగా అడిగాడు శివాజీ.

"నేనే అన్నిటికీ బ్యాక్ గ్రౌండ్. మీ పెద్దమ్మ నిన్ను చూడాలని కలవరిస్తోంది. అక్కడికి వచ్చి ఓ వారం రోజులుండి వెళుదువుగాని. నిన్ను స్వయంగా తీసుకువెళదామని వచ్చాను."

"మా అమ్మ ఒప్పుకుంటేనే"

"ఆవిడ మాట జవదాటవా?"

"ఇంతదాకా ఎప్పుడూ ఆవిడకి ఇష్టంలేని పనులు ఏమీ చేయలేదు నేను."

"ప్రతిదానికి బిగినింగ్ అంటూ వుంటుంది" నవ్వాడు చలపతి.

"కాని..."

"మీ అమ్మతొ మాట్లాడు. పది లక్షల ఆస్తి. అక్కడ్ ఆమ్ముకుని కావాలంటే ఇక్కడ ఇన్‌వెస్ట్ చేసుకోవచ్చు మీ నాన్న నీ మీద ప్రేమతో రాసిన ఆస్తిని తిరస్కరించడానికి మీ అమ్మకి మనసెలా ఒప్పుతోంది" అబద్ధం ఆడాడు.

"ఆ విషయం మీరే మా అమ్మతో మాట్లాడాలి."

పావనితో సాయంత్రందాకా వాదిస్తూనే ఉన్నాడు చలపతి. అనేక కోణాల నుంచి ఆమెను కన్‌విన్స్ చేయడానికి ప్రయత్నించాడు.

"ఆలోచిస్తాను" అన్నదావిడ.

"ఆలోచించడంకాదు. ఆ అమ్మిషి మీద్ అకదా మీకు కోపం? హైదరాబాద్‌లోని భార్యని, పిల్లవాడిని వదిలి మీ దగ్గరకి రమ్మంటే వాడు రలేదు. నువ్వలా అడగడం కూడా సబబు కాదని ఆనాడే చెప్పాను."

"రెండు విషయాలు మొదటిది. నేను నెల్లో కనీసం వారం అయినా ఇక్కడికి వచ్చి వుండమన్నాను. ఎదిగే కొద్దీ పిల్లవాడికి తండ్రి ముఖ్యం పవన్ ఆయనకి ఎలా కొడుకో శివాజీ అలాగే కొడుకు నేను అడిగిందాంట్లో అధర్మం లేదు. రెండోది – ఆయనకి, ఆదిలక్ష్మికి వివాహం అయిందని నాకు ముందుగా తెలియదు. ఆ విషయం నేను గర్భవతి అయ్యేదాకా నా నుంచి దాచారాయన. హి ఫోర్స్‌డ్ మి ఇన్ టు డిసెప్షన్ అండ్ ఇన్ టు ది రెచడ్ లైఫ్" ఆవేశంగా, ఆవేదనగా చెప్పింది పావని.

"అందుకు వాడికి నీ మీద గల ప్రేమ తప్ప ఇంకే కారణం లేదు. వాడి కొడుకు పేరు కూడ్ ఆనీ పేరులోంచే, నీ గుర్తుగా పెట్టుకున్నాడు. అలా పేరు పెట్టుకోవడం వదినకి ఈరోజుకీ మనస్థాపమే. నిజానికి నువ్వంటే ఎంత కోపం వుండాలావిడకి? వయసుతోపాటు ఆవేశాలన్నీ చల్లారిపోతాయి. ఇప్పుడు శివాజీని చూడాలని తెగ ఆశపడుతోంది తన భర్తకి పుట్టిన కొడుకుని కంటితో చూడాలనుకుంటోందంటే ఆదిలక్ష్మి మనోగతం నువ్వు అర్థం చేసుకోవచ్చు."

***(కొనసాగింపు వచ్చేనెలలో)***

Post your comments

**ప్రస్తుతం అందుబాటులో ఉన్న మల్లాదిగారి పుస్తకాల వివరాల కోసం ఇక్కడ క్లిక్ చేయండి**
www.anandbooks.com
www.telugubooks.in